www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 334 ISSUE : 334 | శనివారం, 2 మే, 2026 SATURDAY, MAY 2, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

జూన్ 2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల

## సమస్యకు పరిష్కారం

- న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు
- ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
- ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎం రేవంత్ అంగీకారం
- జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో..

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకాలానికి వేతనం

- మూడ్రోజుల సమ్మెలో పెట్టిన కేసుల ఎత్తివేత
- పీఆర్‌సీపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది
- ఆర్టీసీ కార్మికుల సమస్యలు నూటికినూరు శాతం పరిష్కరిస్తాం
- ఆర్టీసీ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే1:



రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని.. అలాగే, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల నేతల అభ్యర్థనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలానికి 3 రోజుల వేతనం ఇచ్చేందుకు, కేసుల ఎత్తివేతకు అంగీకరించారు. ఈ మేరకు సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించినందుకు సీఎంకి కార్మిక సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఇటీవల తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మడు రోజుల పాటు సమ్మె చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపింది. చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించారు.



## ఆర్టీసికి అండగా ప్రభుత్వం

- ప్రభుత్వంలో సంస్థ విలీనంతో చిత్తశుద్ధి చాటాం
- మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, (వార్త వేదిక సూర్య)-మే1:

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని మిగతా 2లో..



## సీఎం రేవంత్‌రెడ్డి కార్మిక వ్యతిరేకి

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది
- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆరఎస్ పార్టీదే
- మే డే ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ అగ్ర నేత కేటీఆర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే1:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు మిగతా 2లో..

వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధర

## భారీగా పెంపు

### 19కేజీల ఎల్‌పిజి సిలిండర్‌పై ఏకంగా రూ.993 పెంపు

- తాజా పెంపుతో రూ.3వేలకు పైగా పెరిగిన సిలిండర్
- హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారాలపై అదనపు భారం
- మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే ఛాన్స్ ఉందన్న కేంద్రం
- లీటర్ పెట్రోల్‌పై రూ.4–5, ఎల్పీజీపై రూ.40–50 పెంపు?

న్యూఢిల్లీ/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 1:

అంతా ఊహించినట్టుగానే జరిగింది. ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధనం రేట్లు పెంచుతుందని ఊహించినట్టే ప్రస్తుతం వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర భారీగా పెంచింది. ఒకేసారి రూ.993 పెంచుతున్నట్టు ప్రకటించి, పెరిగిన ధరలు నేటి (శుక్రవారం) నుంచే అమల్లోకి వచ్చిందని పేర్కొంది. గృహ వినియోగానికి (డొమెస్టిక్) 14.2 కిలోలు, వాణిజ్యానికి 19 కిలోల బరువు కలిగిన ఎల్ పీజీ సిలిండర్లను సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల ధర పెంచలేదు. పశ్చిమ ఆసియా దేశాల యుద్ధం మొదలైనప్పుడు వాణిజ్య సిలిండర్ ధర రూ. 1,937 ఉండేది. ఏప్రిల్ ఒకటో తేదీన రూ.




218 పెంచారు. ఇప్పుడు మరో రూ.993. దీంతో ప్రస్తుతం ఒక సిలిండర్ తీసుకుంటే రూ.3,200 వరకు చెల్లించాల్సి వస్తోంది. ఈ రెండు నెలల్లో సిలిండర్‌పై రూ.1,300 ధర పెరిగింది. అమెరికా- ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో విడతల వారీగా కమర్షియల్ సిలిండర్ ధరలను మిగతా 2లో..

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

- టెక్నాలజీకి అనుగుణంగా సమర్థంగా పని చేస్తా
- నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్
- డీజీపీ ఆఫీసులో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు

*తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో నూతన శకం ప్రారంభమైంది. రాష్ట్ర పోలీసు విభాగపు అత్యున్నత పదవి అయిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో వేద మంత్రోచ్ఛారణలు, పోలీసు గౌరవ వందనాల మధ్య ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమం జరిగింది.*

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 1:

రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలంగాణ కొత్త డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. టెక్నాలజీని మరింత వాడుకుంటూ సమర్థంగా పనిచేస్తామన్నారు. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తామని చెప్పారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. శాంతి భద్రతల్లో సమస్య మిగతా 2లో..





## అసెంబ్లీకి సీఎం తాగొచ్చారు

- అసెంబ్లీలో సీఎం భగవంత్ మాన్ మద్యం మత్తులో ఉన్నారని విపక్షాల ఆరోపణలు
- పంజాబ్ అసెంబ్లీలో తీవ్ర దుమారం
- సీఎం సహా ఎమ్మెల్యేలందరికి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్
- సభ్యుల తీరును తోసిపుచ్చిన స్పీకర్

2లో..




## రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి పూర్వ వైభవం
- లేబర్ అడ్డాలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధికి నిర్ణయం
- కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం చంద్రబాబు

2లో..




## శంషాబాద్ ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం

- ఆరుగురి దుర్మరణం ఆగి ఉన్న లారీని వెనుకనుంచి ఢీకొన్న కారు
- యాదగిరి గుట్ట నుంచి వస్తుండగా ప్రమాదం
- మృతులంతా సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒకే కుటుంబానికి చెందినవారు
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు

2లో..

వడగాలులపై హీట్‌వేవ్

## యాక్షన్ ప్లాన్

- తాగునీటి సమస్య రాకుండా చూడాలి
- చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా
- ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు
- హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 1:

రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మిగతా 2లో..





స్కామ్ రోడ్ల టెండర్లలో

## గోల్‌మాల్

- ఎక్సెస్ టెండర్లతో దోచుకునే ప్లాన్
- టెండర్లను వెంటన రద్దు చేయాలన్న హరీష్‌రావు
- రేవంత్ రాకతో మళ్లీ మంచినీటి కష్టాలు అంటూ ట్వీట్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 1:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు టెండర్లపై బీఆరఎస్ నేత మాజీ, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల వేళ తాను ప్రస్తావించిన హ్యామ్ మిగతా 2లో..

## ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 1:

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీస్తున్నారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ TS23 F2298 అని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు.

**మృతులంతా సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒకే కుటుంబానికి చెందినవారు**

ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల వివరాలను పోలీసులు గుర్తించారు. వీరంతా సిరిసిల్ల జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. సిరిసిల్ల వాసులు అయినప్పటికీ నగరంలోని సనత్‌నగర్ ప్రాంతంలో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం యాదాద్రికి వెళ్లి ఓఆర్ఆర్‌పై నుంచి వస్తుండగా ఆగి ఉన్న లారీని అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. మరో మహిళ పరిస్థితి విషమంగా ఉంది. ఓఆర్ఆర్ ఎగ్జిజ్ గేట్-16 వద్ద ఆగిఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన టీఎస్ 23 ఎఫ్ 2298 అనే నంబర్ గల కారు ఢీకొట్టింది. కొనఊపిరితో ఉన్న వ్యక్తిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. లారీ వెనుక భాగంలో చిక్కుకున్న కారును క్రేన్ సహాయంతో బయటకు తీశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. మృతుల్లో వ్యక్తి , ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులు న్నారు. మృతులు శ్రీనివాస్, శివ, కృష్ణచంద్ర, మాధవ్, రిషిక , మరొకరి పేరు తెలియాల్సి ఉంది. తీవ్రంగా గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు.

## నేడు మొబైల్స్‌కు ఎమర్జెన్సీ అలర్ట్!

న్యూఢిల్లీ: మే 2న మీ మొబైల్ ఫోన్‌కు ఒక్కసారిగా పెద్ద శబ్దంతో అలర్ట్ మెసేజ్ రావొచ్చు. దాన్ని చూసి కంగారు పడకండి. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను పరీక్షిస్తున్నారు. భవిష్యత్తులో ఏదైనా ప్రకృతి, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రభుత్వం సాచెట్ అనే కొత్త వ్యవస్థను తయారు చేసింది. ఇది సరిగ్గా పనిచేస్తుందో లేదో తెలుసుకునేందుకు టెలికం శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ కలిసి ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయి. పెద్ద శబ్దంతో మెసేజ్ వస్తే మీరు గాబరా పడాల్సిన అవసరం లేదు. దానికి స్పందించడం, సమాధానం ఇవ్వాల్సిన అవసరమూ లేదు. అత్యవసర సమయాల్లో కీలక సమాచారం వేగంగా ప్రజలకు అందించడమే దీని ప్రధాన ఉద్దేశమని ఒక అధికారి తెలిపారు. అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్ యూనియన్ సిఫార్సు చేసిన ఈ టెక్నాలజీ ప్రస్తుతం దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలులో ఉంది.

## అసెంబ్లీకి సీఎం తాగొచ్చారు

చండీగఢ్: మేడేను పురస్కరించుకొని పంజాబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశం రాజకీయ దుమారాన్ని రేపింది. ఈ సమావేశం ఆశించిన లక్ష్యం పక్కకు పోయి, ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వ్యక్తిగత ప్రవర్తన అంశం చర్చనీయాంశమైంది. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మద్యం సేవించి అసెంబ్లీకి వచ్చారని ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సభలో పెను దుమారం రేగింది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అందరికీ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. ఇదే సమయంలో భగవంత్ మాన్ ప్రసంగించేటప్పుడు మద్యం మత్తులో తూగుతున్నట్లు, మాట తుల్లినట్లు కనిపించే వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవడం మరింత సంచలనంగా మారింది.

## కమర్షియల్ సిలిండర్ ధర భారీగా పెంపు

(మొదటి పేజీ తరువాయి)

చమురు సంస్థలు పెంచాయి. ఫిబ్రవరి 28 తర్వాత కమర్షియల్ సిలిండర్ ధరలు పెరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. మార్చి ప్రారంభంలో సుమారు రూ.115 పెరిగిన ధరలు, ఏప్రిల్ 1న 200 వరకు పెరిగాయి. ఇప్పుడు ఒకేసారి రూ.993 పెంచారు. దీంతో ఒక్క వాణిజ్య సిలిండర్ ధర రూ.3వేలు దాటింది. తాజా పెంపుతో హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారాలపై అదనపు భారం పడనుంది.

**లీటర్ పెట్రోల్‌పై రూ.4–5, ఎల్పీజీపై రూ.40–50 పెంపు?**

ఇప్పటికే ఎల్పీజీ ధరల భారీ పెంపుతో ప్రజలకు షాకిచ్చిన కేంద్రం త్వరలో మరో షాకివ్వబోతున్నట్లు సమాచారం. పెట్రో ధరల్ని కూడా కేంద్రం పెంచబోతున్నట్లు తెలుస్తోంది. పెట్రోల్, డీజిల్ సహా గృహ సిలిండర్ల ధరలు కూడా పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, విశ్వసనీయ సమాచారం ప్రకారం ధరలు పెంచడం ఖాయంగా కనిపిస్తోంది. తాజా అంచనా ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.4–5, గృహ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.40–50 వరకు పెరిగే అవకాశం ఉంది.

## శాంతి భద్రతల కోసం కృషిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

రాకముందే అప్రమత్తంగా ఉండటం మంచిదని అన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పనితీరు కనబరిచారని ఆయన తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లానే నేరాలు జరిగే తీరులోనూ మార్పులు వస్తున్నాయన్నారు. నేరగాళ్లు కొత్త కొత్త టెక్నాలజీని వాడుతూ, మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వారు అనుసరిస్తున్న టెక్నాలజీ పోలీసులకు కూడా సవాలు విసురుతుందని చెప్పారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లానే నేరాలు జరగుతున్న తీరు కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త సాంకేతికతను వాడుతూ నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారు. ఇది పోలీసులకు సవాల్‌గా మారింది. శాంతి భద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎన్నికేసులు పెట్టినా మాదక ద్రవ్యాల ముఠాలు కూడా విస్తరిస్తున్నాయని అన్నారు.

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆరఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎసఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్ని కల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబ ట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల విద రూ.993 పెంచిన ఘనత



కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ విద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల విద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# స్కామ్ రోడ్ల టెండర్లలో గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ల స్కామ్ ఇప్పుడు నిజమైందని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల్లో 22 నుంచి 25 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు వచ్చాయని ఆరోపించారు. ఆర్అండ్‌బీ శాఖలో రూ.11 వేల కోట్ల టెండర్లకు దాదాపు రూ.15 వేల కోట్ల వరకు వ్యయం పెరిగిందని, పంచాయతీ రాజ్ శాఖలో రూ.6 వేల కోట్ల టెండర్లు రూ.8 వేల కోట్లకు చేరుతున్నాయని విమర్శించారు. ఈ రెండు శాఖల్లో కలిపి వేల కోట్ల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై పడుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. జాతీయ రహదారుల టెండర్లు తగ్గింపుతో జరిగితే.. రాష్ట్ర రహదారుల టెండర్లు మాత్రం ఎక్సెస్‌కు వెళ్తున్నాయని మండిపడ్డారు. టెండర్లలో 40 శాతం రాష్ట్ర ఖజానా నుంచి వెళ్తే మిగిలిన 60 శాతం కాంట్రాక్టర్లు బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చు కుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రుణాలను 15 సంవత్సరాల పాటు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అయితే, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం సావరిన్ గ్యారెంటీ ఇస్తోందని, దీని భారం చివరకు ప్రజలపైనే పడుతుందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. బీఆరఎస్ ప్రభుత్వ కాలంలో 5 శాతం కంటే ఎక్కువ ఎక్సెస్ టెండర్లు లేవని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖలో 34 ప్యాకేజీలు, పంచాయతీ రాజ్‌లో 17 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారని.. ఒకే కంపెనీకి 15 టెండర్లు దక్కబోతున్నాయని ఆరోపించారు. ఇక మొబిలైజేషన్ అడ్వాన్స్ అంశంపైనా ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల సమయంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎలా సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి మళ్లీ పిలవాలని, అలాగే మొబిలైజేషన్ అడ్వాన్స్‌లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు రిటైర్ అయిన అధికారులకు ఎక్స్‌టెన్షన్‌లు ఇచ్చి తప్పుడు పనులు చేయిస్తున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. దీనిపై పారదర్శకత అవసరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తాగునీటి కష్టాలను రేవంత్ రెడ్డి తిరిగి తెచ్చారని హరీష్‌రావు ఆరోపించారు. మార్పు రావాలంటూ ప్రజలను మోసం చేసి నీటి కష్టాలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ప్రజలపై ప్రేమ లేదని ట్విటర్ వేదికలో విమర్శించారు. పల్లె నుంచి పట్నం దాకా తాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పథకాలు ఉన్నాయి. ఫలితం లేదు. పైపులు ఉన్నాయి నీళ్లు రావుని విమర్శించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేసి తాగు నీరు సరఫరా చేశారని గుర్తు చేశారు. రేవంత్ కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ఎక్కడ చూసినా మళ్లీ ట్యాంకర్లు, బిందెలు, డ్రమ్ములు దర్శనం ఇస్తున్నాయని వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్‌పై కోపంతో నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఆర్టీసికి అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు. ఈ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించామని స్పష్టం చేశారు. త్వరలోనే కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియను గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీ పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తున్నామని అన్నారు. ఆర్టీసీపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేబినెట్ మంత్రులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో కొత్తగా 380 రూట్లలో కొత్తబస్సులు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. 7 లక్షల మంది ప్రయాణికులకు కనెక్టివిటీ పెంచామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా.. ప్రభుత్వానికి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. హక్కుల కోసం ఏవిధంగా పోరాడామో సంస్థ అభివృద్ధికి కార్మికులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

# రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

విజయవాడ, (వార్త వేదిక సూర్య) మే 1:

రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నా మని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వ హించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్‘ మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎసఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎసఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో రికార్డు

**8.7 శాతం వృద్ధితో రూ.2.4లక్షల కోట్లు వసూలైనట్లు ప్రభుత్వ వర్గాల వెల్లడి**

న్యూఢిల్లీ: ఏప్రిల్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం విడుదలైన ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో 8.7 శాతం పెరిగి సుమారు రూ.2.43 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఏప్రిల్‌లో నమోదైన జీఎస్టీ వసూళ్లు రూ.2.23 లక్షల కోట్లే ఇప్పటి వరకు అత్యధికం కాగా, తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2026 ఏప్రిల్‌లో దిగుమతుల ద్వారా వచ్చే జీఎస్టీ వసూళ్లు ఏకంగా 25.8 శాతం వృద్ధితో రూ.57,580 కోట్లకు చేరుకున్నాయి. 2025 ఏప్రిల్‌లో నమోదైన రూ.45,754 కోట్లతో పోల్చితే ఇది 25.8 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఈ 2026 ఏప్రిల్‌లో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన స్థూల ఆదాయం 4.3 శాతం పెరిగి రూ.1,85,122 కోట్లకు చేరింది. ఈ దేశీయ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) రూ.52,140 కోట్లు, స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) రూ.61,331 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) రూ.71,651 కోట్లుగా ఉన్నాయి. రీఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధితో దాదాపు రూ.2.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గతేడాదితో పోలిస్తే 7.3 శాతం వృద్ధి. కాగా, ఈ ఏప్రిల్ నెలలో రీఫండ్‌లు కూడా చేరాయి.

# జూన్ 2 నాటికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 1:

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో విడియా అకాడవి ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కవిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది '2026లో ఎండలు, వడగా లులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని, ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్య లపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సవిక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ '2026 ను రూపొందించాయ ని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ'లాన్ '2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రావిణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రా గునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా మని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహ రించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపిల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రావిణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆరఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులల్లోగ్ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆరఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నా రు.




## అమీర్‌పేట్‌లో చలివేంద్రం ప్రారంభించిన దిశా లా ఫర్మ్

హైదరాబాద్ : వార్తా వేదిక సూర్య

తెలంగాణలో ప్రముఖ న్యాయ సేవల సంస్థగా గుర్తింపు పొందిన దిశా లా ఫర్మ్ అధినేత డా. నాగేశ్వరరావు పూజారి, సామాజిక బాధ్యతపై తన కట్టుబాటును మరోసారి చాటుతూ అమీర్‌పేట్‌లో చలివేంద్ర సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. అమీర్‌పేట్‌లోని కేఎల్ఎం షాపింగ్ మాల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి న్యాయవేత్తలు, స్థానిక నాయకులు, సమాజ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయడం ప్రతీ సంస్థ బాధ్యత అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ సుమారు 1000 మందికి తాగునీరు, శీతల పానీయాలు అందించేలా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దిశా లా ఫర్మ్ న్యాయ సేవలతో పాటు సామాజిక సేవలో కూడా ముందుండి పనిచేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు సంకల్పబద్ధంగా కొనసాగుతుందన్నారు. అడ్వకేట్ నాగేశ్వర రావు పూజారితో పాటు స్థానిక నాయకులు, సంఘాల పెద్దలు మరియు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐ , ఏఐటీయూసీ,ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా మేడే ఉత్సవాలు

చౌటుప్పల్ మే 1 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందన్నారు ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు. . హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్ ,కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,4 లేబర్ కోడ్లను, రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ ,బోనస్, పెన్షన్, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తంగేడు పెల్లి రోడ్డులో ఉన్న జెండాను పగిళ్ల మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటియుసి జెండాను సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపగల శంకరయ్య ఎగురవేశారూ .ఈ కార్యక్రమంలో సిపిఐ , మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, రోషణ గారి అంజయ్య, ఎస్ ఏ రహమాన్, దాసరి కృష్ణ, వంటల వెంకటేష్, దాసరి మనోహర్, గుండెబోయిన నరసింహ, ఉబ్బు దర్శన్, కే సైదులు, విరిగి సంజీవ, బి యాదయ్య, ఏ బాబు, దాసరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ డివిజన్‌లో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

చౌటుప్పల్ మే డే 1 వార్త వేదిక సూర్య



మే డే సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ డివిజన్ పరిధిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఎగరవేసి కార్మికుల ఐక్యతను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్, డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర రెడ్డి ,జిల్లా అదనపు కార్యదర్శి తిరుమలయ్య, సీనియర్ నాయకులు షకీల్ ,సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు

డివిజన్ పరిధిలోని ఐదు సెక్షన్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి:

రామన్నపేటలో సబ్ డివిజన్ లీడర్ శ్రీ రాములు ,సెక్షన్ లీడర్ చాంద్ పాషా, వలిగొండలో సెక్షన్ లీడర్ గాజుల మహేష్ , నారాయణపురంలో సెక్షన్ లీడర్ మీసాల శ్రవణ్ కుమార్, పోచంపల్లిలో సెక్షన్ లీడర్ బాబురావు, చౌటుప్పల్‌లో సెక్షన్ లీడర్ కడగంచి ప్రభు,సబ్ డివిజన్ లీడర్ మిస్బొద్దీన్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర రెడ్డి మాట్లాడుతూ, కష్టపడే కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం 1104 యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు, సభ్యులు, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

గట్టుపల్ మే 1 వార్తావేదిక సూర్య

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మేడే' స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరుమండల కేంద్రంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఎం పార్టీ పతాకాన్ని ఆయన ఎగరవేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, బజార్ మార్కెట్ హమాలీలు, చిరు వ్యాపారులు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆశాలు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొని సిఐటియు పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బ్రిటిష్ కాలంలో సాధించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ద్వారా దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ అనుకూల విధానాలు, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో



పెరుగుతున్న నిరుద్యోగం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని, సామాజిక మార్పు కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగుదాల వెంకటేశం,రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, గోల్గురి నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు, బి పంగి నాగరాజు, ఇర్గి యాదయ్య, లింగస్వామి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నగేష్, లక్ష్మయ్య, ప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమరశంఖం



### : ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్రకు జైపాల్ రెడ్డి పిలుపు

మైలర్ దేవ్ పల్లి మే 01 ( వార్త వేదిక సూర్య ) :

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా రాజేంద్రనగర్ మండలంలో మున్సిపల్ కార్మికులు తమ నిరసన గళాన్ని వినిపించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మున్సిపల్ శాఖ మంత్రి నివాసాలకు పాదయాత్ర చేపడతామని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హెచ్చరించారు. 8 గంటల పని దినం, కనీస వేతనాల కోసం చికాగోలో కార్మికులు సాగించిన పోరాటాన్ని గుర్తుచేస్తూ, అదే స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయని, వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి. పర్మినెంట్ చేసే వరకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలి. మే నెలలో భారీ స్థాయిలో మున్సిపల్ కార్మికులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర చేస్తామని జైపాల్ రెడ్డి ప్రకటించారు.

కార్మిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మెడలు వంచే వరకు పోరాటాలు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్ అధ్యక్షత వహించగా, వై. సాయిలు, ఏ. రాజు, ఈశ్వర్, శ్రీను, శేఖర్, నరసింహ, రమేష్, సురేష్, జాషువా, సంగీత, సంతోష, పుష్పమ్మ, సునీత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవ్పల్లి సమస్యలపై టీడీపీ నేత ఉప్పమూరి విజయ్ కుమార్ పోరుబాట

### హాస్పిటల్ నిర్మాణం, డిగ్రీ కళాశాల మంజూరుకు తక్షణ చర్యలు చేపట్టాలి

మైలర్ దేవ్ పల్లి, మే 01 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవ్పల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న కనీస వసతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పమూరి విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన స్థానిక సమస్యలపై మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలార్దేవ్పల్లిలో 100 పడకల జనరల్ హాస్పిటల్ నిర్మాణానికి భూమి కేటాయించినా, ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం పాలకవర్గ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. స్థానిక కార్మికులు, పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దని, వెంటనే హాస్పిటల్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలో సరైన విద్యా సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కార్మికుల పిల్లల ఉన్నత విద్య కోసం తక్షణమే ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. కార్మికులకు చెందాల్సిన కనీస వేతనాలు, భద్రతా సదుపాయాలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి కనీస సదుపాయాలను మెరుగుపరచడంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వర్షాకాలం ముంచుకొస్తున్న



తరుణంలో డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తంగా వదిలేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికైనా బాధ్యతాయుతంగా స్పందించి, మైలార్దేవ్పల్లి ప్రాంత అభివృద్ధికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని ఉప్పమూరి విజయ్ కుమార్ హెచ్చరించారు.

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

### రాజేంద్రనగర్ నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన బీజేపీ జిల్లా కార్యదర్శి పి. విజయలక్ష్మి

మైలర్ దేవ్ పల్లి, మే 01 ( వార్త వేదిక సూర్య)

మే 10న హైదరాబాద్ నగరానికి విచ్చేయనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి. విజయలక్ష్మి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ మరియు మైలార్దేవ్ పల్లి-2 అధ్యక్షుడు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో, రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి 600 మంది కార్యకర్తలు, నాయకులు, మరియు మోడీ అభిమానులు భారీ సంఖ్యలో సభకు తరలిరావాలని సూచించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి సభను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ







సన్నాహక సమావేశంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వైస్ శ్రీధర్, జిల్లా కార్యదర్శులు మల్లేష్ యాదవ్, బొక్క బాల్ రెడ్డి, సోల్కర్ రెడ్డి, కోరిని సదానంద్, జోగు రవి, కోరని క్రాంతి, బాబురావు, వాసు, రవి, బాలకృష్ణ, శతజ్ఞ, యాదయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, రజనీకాంత్ గుప్తా, సరిత రెడ్డి, అంబికా, కవిత, రవి, వేణుగోపాల్, యాదయ్య రమాకాంత్, గోపాల్ ముదిరాజ్, జంగయ్య, జ్ఞానేశ్వర్, రఘుమారెడ్డి, విజయ్ యాదవ్, రాజా రెడ్డి, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## పుప్పాలగూడలో వైభవంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

మైలర్ దేవ్ పల్లి, మే 01 ( వార్త వేదిక సూర్య ) :

పుప్పాలగూడలోని శ్రీ కాశి విశ్వనాథ సమేత నల్ల పోచమ్మ దేవాలయంలో 'వి ఆర్ 4 సహాయోగ్' చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి నెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా, భక్తుల కోసం అవసరమైన పూజా సామగ్రిని ట్రస్ట్ ఉచితంగా సమకూర్చింది. పౌరోహిత్యులు మండువ మధుసూదన్ శర్మ నేతృత్వంలో గణపతి, గౌరమ్మ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నవగ్రహాలు, అష్ట దిక్పాలకులకు వారి ప్రీతిపాత్రమైన ధాన్యాలు, చందన భరిత అక్షింతలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ఈ పూజలకు సేవాభావంతో పూర్తి సహాయ సహకారాలు అందించిన శ్రీ కాశి విశ్వనాథ సమేత నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 01(వార్త వేదిక సూర్య)



ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం 05 గంటలకు సికింద్రాబాద్ పాస్పోర్ట్ ఆఫీస్ నందు జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివాజినగర్, కుమ్మరిగూడ, సెకండ్ బజార్, బండిమెట్, మారుతి వీధి, ఆదాయ నగర్, సాంబమూర్తి నగర్, టాకర బస్తి, రెజిమెంట్ బజార్, పలు ప్రాంతాల్లో పర్యటించి గడప గడపకు హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ సంస్థల (బిజెపి, హిందువాహిని, బజరంగ్దళ్) అధ్వర్యంలో జరగనుంది. డివిజన్లో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, తదితరులున్నారు

## ఫ్లెక్సీ ధ్వంసం ఘటనపై మైలార్‌దేవ్‌పల్లి సీఐకి ఫిర్యాదు చేసిన ఏర్వ మహేష్

మైలర్ దేవ్ పల్లి, మే 01 ( వార్త వేదిక సూర్య ) :





మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సభిత ఇంద్రారెడ్డి 5వ తేదీన జరుపుకునే పుట్టినరోజు సందర్భంగా మైలర్ దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏర్వ మహేష్ దుర్గానగర్‌లో శుభాకాంక్షలతో భారీ బ్యానర్ ఏర్పాటు చేశారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఆ బ్యానర్‌ను చింపివేసి క్రింద పడేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై ఏర్వ మహేష్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యగా పేర్కొన్నారు. ఈ ఘటనపై మైలర్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సీఐకు ఫిర్యాదు చేసి, దోషులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

### సి .పీర్. ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 140 వ "మేడే"

నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )

చికాగో కార్మిక అమరవీరుల స్ఫూర్తితో దేశంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు.

సీపీఐ (యం-యల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 140వ "మేడే" కార్మిక దినోత్సవాన్ని శ్రామిక భవన్ పై అరుణపతాకం ఎగురవేసి చికాగో కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పని గంటల తగ్గింపు కోసం, శ్రమకు తగ్గ వేతనం కోసం చికాగో కార్మికులు పోరాడి ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి రక్తంలో ముంచి ఎత్తినదే "ఎర్రజెండా" అని అన్నారు. ఎర్రజెండా నేత్రుత్వంలో ప్రపంచంలో, దేశంలో అనేక కార్మిక, రైతు కూలీ పోరాటాలు జరిగాయని అన్నారు. దిక్కు మొక్కు లేని జనానికి ఎర్రజెండా బాసటగా నిలిచిందని అన్నారు. ఎర్రజెండా ఆవిర్భవించిన రోజులు మేడే అన్నారు. లక్షల ఎకరాల భూములను నిరుపేదలకు పంచిందని కొనియాడారు. మేడే అంటేనే "ఎర్రజెండా" అని కొనియాడారు. నేడు కార్మికులను, రైతు కూలీలను వంచిస్తున్న పాలక పార్టీలకు మేడే స్ఫూర్తితో గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో సీపీఐ (యం యల్) న్యూడెమోక్రసీ నాయకులు అయోధ్య, వీరేష్, నర్సింహా, చారి, వెంకన్న, సైదులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు

గట్టుప్పల.మే1.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రంలోని సిపిఎం టౌన్ శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి సిపిఎం టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ మాట్లాడారు. 1886 సంవత్సరంలోఅమెరికా చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని చికాగో నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులపై అమెరికా సామ్రాజ్యవాద ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి మే1 కార్మికుల రక్తంతో పుట్టిన ఎర్ర జెండా ఆనాటి అమెరికా ప్రభుత్వం కార్మికుల పోరాటాన్ని తలవగి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు జరిపారు. కానీ ఈనాటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువస్తూ కార్మికుల పట్టగొడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని కులదయాలని కార్మికుల కర్షకుల రాజ్యం రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి రబ్బాని, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, ముసుగు బుచ్చిరెడ్డి, నల్లవెల్లి బిక్షం,చెన్నయ్య,

ప్రజా సంఘాల నాయకులు దుబ్బాక శంకరయ్య, పసుపుల ఏడుకొండలు, కుక్కునూరు రాము, ఎరుపుల సైదులు, గంట నరసింహ, బొబ్బలి చంద్రయ్య, కర్నాటి యాదయ్య, ఎర్ర యాదయ్య, పగడాల ఆనంద్, ఖమ్మం రవి, ఏర్పుల ముత్యాలు, శంకరయ్య, ఏరుకొండ శంకరయ్య ,కిన్నెర వెంకటేష్ ,సంజీవ, తదితరులు పాల్గొన్నారు

## కార్మికులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ డిమాండ్లు నెరవేర్చుకోగలుగుతారు

### నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్గొండ టౌన్ మే 1 (వార్త వేదిక సూర్య)



బీట్ మార్కెట్ వద్ద హమాలీ కార్మిక సంఘం మరియు గడియారం సెంటర్ వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ విభాగం ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. కార్మికులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ డిమాండ్లు నెరవేర్చుకోగలుగుతారని అందరూ కలిసి పనిచేయాలని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అనేక పథకాలతో కార్మికులకు మేలు చేకూర్చిందని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కార్మిక వ్యతిరేక ధోరణి అవరంబిస్తుందని, ముఖ్యంగా ఆటో కార్మికులను భవన కార్మికులను అసంఘటిత కార్మికుల పట్ల వివక్ష చూపుతుందని తెలియజేశారు..

ఈ కార్యక్రమాలలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాసరెడ్డి,కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, బొజ్జ వెంకన్న, నర్రా నిర్మల దండంపెల్లి సత్తయ్య, హమాలి సంఘం నాయకులు ఆచారి పిల్లి శంకర్ మల్లయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కలగొని యాదయ్య ఎదుళ్ల వెంకన్న, రోశయ్య చోటు వజ్జయ్య కేశవులు గౌస్ యాదగిరి సైదులు వెంకన్న నరసింహ సురేష్ రెడ్డి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని సాక్షిగా ఒక్కటైన శ్రీ కీర్తి - శ్రీనివాస్

### తిరుమలలో కన్నుల పండుగగా వివాహ వేడుక

- వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా వివాహం
- హోమ, సప్తపది సాక్షిగా ఒక్కటైన నూతన దంపతులు
- మాజీ సర్పంచ్ ఉప్పలయ్య దంపతుల ఆత్మీయ ఆశీస్సులు



మైలర్ దేవ్ పల్లి, మే 01 ( వార్త వేదిక సూర్య ) :

పుణ్యక్షేత్రంలోని శ్రీ అహోబిలా మఠం వేదికగా కస్తూరి నర్మద - పురుషోత్తం దంపతుల కుమార్తె శ్రీ కీర్తి, శోభ - జంపయ్య దంపతుల కుమారుడు శ్రీనివాస్‌ల వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుక సంప్రదాయబద్ధంగా, భక్తిపూర్వక వాతావరణంలో సాగింది. వేదపండితులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా హోమము నిర్వహించారు. అనంతరం వధూవరులు అగ్ని సాక్షిగా, పెద్దల సమక్షంలో పవిత్రమైన 'సప్తపది' (ఏడు అడుగుల) ప్రక్రియను పూర్తి చేసి వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తమ జీవన ప్రయాణంలో తోడునీడగా ఉంటామని, సుఖదుఃఖాలను పంచుకుంటూ కుటుంబ బాధ్యతలను స్వీకరిస్తామని వధూవరులు చేసిన ఈ ప్రమాణాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సకల దేవతల ఆశీస్సులు వెల్లివిరిసే తిరుమల పుణ్యక్షేత్రంలో, అహోబిలా మఠం వంటి పవిత్రమైన ప్రాంగణంలో ఈ కళ్యాణం జరగడం ఈ వేడుకకు ప్రత్యేకతను సంతరించి పెట్టింది. ఆధునిక కాలంలో కూడా మన వేద సంస్కృతికి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ జరిపించిన ఈ వివాహ వేడుక, నేటి తరానికి మన ఆచారాల పట్ల ఉన్న గౌరవాన్ని, పవిత్రతను ప్రతిబింబించేలా సాగింది. ఈ శుభకార్యానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. మాజీ సర్పంచ్ ఉప్పలయ్య మరియు ఆయన సతీమణి అనిత దంపతులు ప్రత్యేకంగా హాజరై, నూతన వధూవరులపై అక్షింతలు వేసి, దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. వివాహానంతరం నూతన దంపతులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబాల సభ్యులు హాజరై వేడుకను విజయవంతం చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి, వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ వధూవరుల తరపు కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

### కార్మికుల పై జరుగుతున్న నిర్బంధాన్ని ఖండిద్దాం : సిపిఎం




నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగిద్దామని కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్బంధాన్ని ఖండిస్తూ ప్రజలందరినీ ఏకం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం పట్టణ కార్యాలయం సుందరయ్య భవనం దగ్గర, పానగల్లు అర్బన్ కాలనీ, వడ్డెరవాడ, చర్లపల్లి, ఖాతాలగూడ, పెద్దబండ, ఆర్టీసీ కాలనీ, ఆనంద్ నగర్, శ్రీనగర్ కాలనీ తదితర పలుచోట్ల సిపిఎం జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8 గంటల పని విధానం కోసం నాడు జరిగిన పోరాటం నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నాయని ఆరోపించారు. వెంటనే లేబర్ కోడ్ రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి విద్యుత్ సవరణ చట్టం, విత్తన చట్టం రద్దు చేయాలని, కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, వీబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేస్తూ గ్రామీణ పేదల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు పట్టణ శివారు ప్రాంతాలు వ్యవసాయ ఆధారిత ప్రాంతాలుగా ఉన్నందున పట్టణంలో కూడా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం 12000 రూపాయలు పట్టణ పేదలకు వర్తింప చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి అమరవీరుల స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్ ,మైల యాదయ్య, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పాక లింగయ్య, ఆకిటి లింగమ్మ, కన్నెకంటి సత్యనారాయణ, శాఖ కార్యదర్శులు రుద్రాక్ష యాదయ్య, పనస చంద్రయ్య, సీతా వెంకటయ్య, కారంపూడి రాము, మేడిశెట్టి లింగమ్మ గంజి రాజేష్, కాసర్ల గౌతమ్ రెడ్డి, మన్నె శంకరయ్య, రుద్రాక్షి శేఖర్, బుజ్జమ్మ రాము, ఎస్ కే లతీఫ్, రాపోలు రవీందర్, దండంపల్లి యాదయ్య, ఆవుల గిరి, పేర్ల సంజీవ పెరికృష్ణ, పందుల లింగయ్య, యాదగిరి రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, దండెంపల్లి బిక్షం పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

### "140వ మేడే" ఐ ఎఫ్ టి యూ పిలుపు



నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 140 వ మేడే సందర్భంగా ఐ ఎఫ్ టీ యు కార్యాలయం, మరియు గవర్నమెంట్ హాస్పిటల్, రైల్వే స్టేషన్ రోడ్, హెచ్ పి పెట్రోల్ బంక బస్టాండ్ తదితర సెంటర్స్ లల్లో ఎర్ర జెండాలు ఎగురవేసి చికాగో కార్మికుల స్ఫూర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ మాట్లాడుతూ.. 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 8.గంటల పని దినం కై కార్మికులు నిరసనలు,ఆందోళనలు చేపట్టారన్నారు. పెట్టుబడిదారీ వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని ఆరుగురు కార్మికులు తూటాలకు బలయ్యారని అన్నారు. అనేకమంది నాయకులను ఉరితీసారని, కేసులు పెట్టారని, తీవ్ర అణచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ అన్నారు. ఈ కార్మికుల బలిదానాలు,రక్త తర్పణల తో మేడే చరిత్రలో నిలిచిపోయిందన్నారు. నాటి నుండి నేటి వరకు మేడేను కార్మిక వర్గం ఘనంగా జరుపుకుంటూ చికాగో కార్మిక వర్గానికి విప్లవ జోహార్లు అర్పిస్తూ మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో భారత కార్మిక వర్గం 8 గంటల పని దినం, కార్మిక ప్రయోజనాలు సౌకర్యాలు మరియు కనీస వేతనాలు హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలు, హక్కులు మరియు సౌకర్యాలను కేంద్ర లోని బీ జే పి ప్రభుత్వం తొలగించే కుట్రలకు ఒడిగడుతు ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 12 గంటల పని విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మే డే పోరాట స్ఫూర్తితో ఐక్యంగా సమరశీల ఉద్యమాలు కొనసాగించాలనీ తెలుపునిచ్చారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడంలేదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బి. వి చారి పి వై యల్ జిల్లా కార్యదర్శి, ఐ ఎఫ్ టీ యూ నాయకులు కత్తుల చందు జానపాటి శంకర్,రావుల వీరేష్, దాసరి నర్సింహా, కల్లూరి అయోధ్య, తాలూక వెంకన్న, చింతల వెంకటరమణ, మాగి క్రాంతి, కత్తుల లింగస్వామి, తీగల నర్సింహా, గోపు శ్రీనివాస్ రెడ్డి, జడిగం భరత్, కట్టేకుంట్ల రవి, దెసిడి అంజయ్య, పగిడిమర్రి నర్సింహా, బుట్టి సైదులు, చింతపల్లి శ్రీను, చింతపల్లి రాము, గాదరి వంశీ, గోగు విష్ణు, తాలూక కృష్ణ, చెవుల గణేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## మేడే అమరవీరుల స్ఫూర్తితో లేబర్ కోట్ల రద్దుకై ఉద్యమిద్దాం కార్మికులపై జరుగుతున్న నిర్బంధాం దాడి పై పోరాడుదాం

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నాంపల్లి మే 01(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగిద్దామని కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలందరినీ ఏకం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం" సిఐటియు ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది నాంపల్లి, కేతేపల్లి, మేల్లవాయి, ముష్టిపల్లి, పసునూరు,మల్లపురాజు పల్లి, సిపిఎం సిఐటియు నాయకులు ఆయా గ్రామాలలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జెండాలు ఎగురవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం నాడు జరిగిన పోరాటం నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నాయని ఆరోపించారు. వెంటనే లేబర్ కోడ్ రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి విద్యుత్ సవరణ చట్టం, విత్తన చట్టం రద్దు చేయాలని, కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, వీబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేస్తూ గ్రామీణ పేదల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు పట్టణ శివారు ప్రాంతాలు వ్యవసాయ ఆధారిత ప్రాంతాలుగా ఉన్నందున పట్టణంలో కూడా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం 12000 రూపాయలు పట్టణ పేదలకు వర్తింప చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి అమరవీరుల స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవిత జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బన బోయిన వెంకటయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, సిఐటియు నాయకులు పూల శివ, కోరే లలిత, బుడిగ యాదగిరి, అరుణ, ప్రశాంత్,అంజమ్మ, చిన్నమ్మ రామస్వామి సైదమ్మ, నాంపల్లి శ్రీనివాస్, కామిశెట్టి శ్రీకాంత్, కొమ్ము హరికృష్ణ,కొమ్ము కొండల్, ముఖేష్,నేర్లకంటి పురుషోత్తం, గంటేల రవి,వంగూరి యాదయ్య, నాంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్

దేవరకొండ మే 1( వార్త వేదిక సూర్య ):-



చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన పగడాల జంగయ్య కూతురు శిరిష --శ్రీకాంత్ ల వివాహం కార్యక్రమం వి ఏ ఎస్ పంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండనియోజకవర్గ నాయకులు వద్య రమేష్ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లాలయ్య,అండేకార్ అశోక్, జాగ్రు భావోజీ.బీమా కోటేష్ శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కృషి

### నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఐ.ఎన్.టి.యు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాలలో ఆమె పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రమజీవుల పోరాట ఫలితమే 'మే'డే అని అన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నారని



తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకునే హక్కులను కేంద్రం ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, ఐ.ఎన్.టి యు.సి రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, నల్గొండ అధ్యక్షుడు పెరిక కళ్యాణ్, అంజమ్మ లతీఫ్, కత్తుల యాదమ్మ పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణంలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

దేవరకొండ మే ఒకటి ( వార్తా వేదిక సూర్య ):-
దేవరకొండ పట్టణంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మిక నాయకులు మే డే సందర్భంగా ఐ ఎన్ టి యు సి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు పొట్టెపాకు మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలు కాలరాసే విదంగా 4 లేబర్ కోడ్ లను తీసీకోచింది దీనివల్ల కార్మికులుసంఘాలు పెట్టుకునే అవకాశం లేకుండా ఉంటుందని సమ్మె చేసే అవకాశం లేకుండా ఉంటుందని అని ఆయన అన్నారు బిజెపి ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలు కాకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకులంగా వ్యహరిస్తూ ఉందని అన్నాడు. కార్మికులకు సమగ్రమైన చట్టం అమలు చేయాలని ఆయన అన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తూఉందని అన్నారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ హనుమంతు సాయిచంద్ కేతావత్ అజయ్ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఇలియాస్. మున్సిపల్ కార్మిక సంఘం నేత లు అంకురిరాజు ఎం ఏ పసి చిత్రం రవి అంకురి మదు చిత్రం నరేందర్ పెయింటింగ్ యూనియన్ నాయకులు అంకూరి రాజశేఖర్. మెకానిక్ యూనియన్ నాయకులు కొత్తపల్లి లింగన్న. సల్మానరాజు కేస్యనాయక్ విజయ్ పొట్ట నాగరాజు జహంగీర్. షకీర్. ముస్తాక్ మొదలగు వారు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడాలి

## సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి

## కార్మిక జెండా ఆవిష్కరించిన మల్లేపల్లి సర్పంచ్. పసునూరి యుగేందర్ రెడ్డి.



దేవరకొండ మే ఒకటి ( వార్తా వేదిక సూర్య ):-
ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.చౌరస్తా లో భవన నిర్మాణ కార్మిక సంఘము, వ్యవసాయ మార్కెట్ వద్ద సిమెంటు, హమాలి కార్మిక సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాలను ఎగురవేశారు. చౌరస్తా నుంచి మార్కెట్ వరకు డప్పు చప్పుళ్ల తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులోని కార్మిక సంఘము భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,పాల్గొని మాట్లాడుతూ 1886 లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని ఉద్యమం చేస్తున్న కార్మికులపై కాల్పులు జరిపితే వారి రక్తం మడుగులో నుంచి తీసిన గుడ్డ ఎర్రజెండా ఆ రోజే మేడే అని,మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా తమ హక్కుల సాధనకై ఉద్యమం చేయాలని వారు పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అన్నారు.నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, లేబర్ కోడ్స్ ని కుదించి చట్టాలను నిర్వీర్యం చేసి, కార్మికులకు పొట్ట కొడుతుందని తీవ్ర అన్యాయం చేస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కార్మికులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని ఆయన అన్నారు. దేశంలో పేదవాడు బ్రతకడం కష్టం అవుతుందని, నిత్యవసర ధరలు ఆకాశానికి అంటాయని, వెంటనే పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోలు,డీజిల్, గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంగం అధ్యక్షుడు ముదిగొండ లక్ష్మయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరా చారి , సోముల నాయక్ ,కళ్ళు చరణ్ రెడ్డి,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి క్రిష్ణ, బాలు నాయక్ హమాలి కార్మికులు ,భవన నిర్మాన కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మోత్కూరులో ఘనంగా మేడే వేడుకలు

మోత్కూరు, మే 01( వార్త వేదిక సూర్య):
మే డే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బి.ఆర్.ఎస్ కే.వి. కార్మిక విభాగం నాయకులు పాత బస్టాండ్, పోతాయిగడ్డ వద్ద బిఆర్.ఎస్.కే.వి. కార్మిక విభాగం నాయకులు జంగ సతీష్, కూరెళ్ళ నాగరాజు జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పట్టణ అధ్యక్షులు పోన్నే బోయిన రమేష్, జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి,కౌన్సిలర్ సుల్తాన్ స్వామి ,స్థానిక నాయకులు గజ్జి మల్లేశం, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, కొండ సోంమల్లు , చౌగోని సత్యం గౌడ్, దాసరి తిరుమలేష్, పురుగుల మల్లయ్య,చేతరాశి వెంకన్న దాసరి నవీన్, మరాఠి స్వామి, బుర్ర వెంకన్న , చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు. పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# హక్కులను కాపాడటానికి పెద్ద ఎత్తున పోరాటం

## పని గంటల పెంపును నిరసిస్తూ అన్ని వర్గాల కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున ఉద్యమించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )
మేడే స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాలను, హక్కులను రక్షించడానికి, పెరుగుతున్న ధరలను అరికట్టడానికి, కేంద్ర ప్రభుత్వం పని గంటల పెంపును నిరసిస్తూ అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి గారు ఎర్రజెండాను ఎగరవేయడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. 1886లో 18 గంటలు 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారని అన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాగా ఎగురవేశారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకుంటున్నారని తెలిపారు .1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని, ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో ప్రమాదానికి గురి అవుతుందని బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు, విద్యుత్ సంస్కరణలు, వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో పాసిస్ట్ పార్టీ బిజెపి అధికారంలో ఉందని అది మతోన్మాదం పెంచి పోషిస్తున్నదని అధికారం కోసం మత ఉన్మాదం రెచ్చగొడుతుందని భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. గతంలో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పట్టుదలతో చేపట్టిన సార్వత్రిక సమ్మె లక్షలాది మందితో కార్మిక కర్షక మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ బలమైన ఉద్యమాన్ని నిర్మించామని, ఇదే మాదిరిగా దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాలు కార్మిక కర్షక సంఘాలు నిర్వహించే గ్రామీణ బందును జయప్రదం చేశారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో సమస్యల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమవుతామని పాలకులు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో డి లిమిటేషన్, మహిళ రిజర్వేషన్ బిల్లు లను లింక్ చేస్తూ అశాస్త్రీయంగా ప్రవేశపెట్టడాన్ని అన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడంతో బిల్ వీగిపోయిందని చెప్పారు. చట్టసభలలో నియోజకవర్గాల పెంపు ఉత్తర దక్షిణ ఈశాన్య రాష్ట్రాల మధ్య కేంద్ర ప్రభుత్వం పంచాయతీ పెడుతుందని విమర్శించారు. ఒక సైంటిఫిక్ పద్ధతిలో నియోజకవర్గాల పెంపును ప్రతిపాదించాలని కోరారు. 2023లోనే పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్ ఆమోదించినప్పటికీ ఇప్పుడెందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో అనేక సమస్యలకి కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం లేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తిరిగి అధికారం రాకుండా చూడడమే నేడు కార్మిక వర్గం, ప్రజల ముందున్న పెద్ద సవాల్ అని బిజెపి మతోన్మాదానికి, లేబర్ కోడ్స్, విద్యుత్ సంస్కరణలు, వి బి బి జి రామ్ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజు సైదులు, రవీందర్, శంకర్, పరిపూర్ణ చారి, లకపాక రాజు, కొండ అనురాధ, నర్సింహా, కందుల అశోక్, వెంకన్న, మట్టయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం, పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది



## ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి భారీ ర్యాలీ

## పలు సెంటర్ల లో వివిధ కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కార్మిక, కర్షక లోకానికి మే డే శుభాకాంక్షలు తెలియజేసారు. మే డే సందర్భంగా శుక్రవారం నకిరేకల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మెయిన్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ సమీపం లో, గౌడ సంఘంలో వివిధ కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వివిధ వర్గాల కార్మికులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

అన్ని కార్మిక సంఘాలు సమిష్టిగా ఇంత పెద్ద ఎత్తున ఇంత తీవ్ర ఎండలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మీకు పేరు పేరునా మరొకసారి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా లోని చికాగో పట్టణం లో కార్మికుల దోపిడీకి వ్యతిరేకంగా, పని గంటల తగ్గింపుకై చేసిన మహత్తర పోరాట దినమే ఈ మే డే. మే 1 ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల దినంగా జరుపుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవల ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించారు. సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు ప్రతి కార్మికుడికి ఉందని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో కార్మిక సంఘాలను రద్దుచేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఆ నిషేధాన్ని తొలగించి సంఘం పెట్టుకునే హక్కు కల్పించింది. కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినం తెచ్చే నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతున్నారు. దేశంలో కార్మికుల పోరాటాలను గౌరవిస్తూ వారి మేలు కోసం అనేక చట్టాలను తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ. కార్మికుల హక్కుల కోసం, పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. గత పాలకులు రాష్ట్రాన్ని 9.5 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. వచ్చే విడతలో నకిరేకల్ టౌన్లో 1000 ఇళ్లు ఇల్లు లేని పేదలందరికీ ఇస్తాం. మన ప్రభుత్వంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. ప్రజలు ఆలోచించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు.



# చందంపేట మండలం పోలేపల్లి గేటు దగ్గర ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే

దేవరకొండ మే ఒకటి ( వార్త వేదిక సూర్య ):-
దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి స్టేజి వద్ద ఏ ఐ టీ యు సి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగినది అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక జెండా ఆవిష్కరించిన నాగిళ్ల మహేందర్ ఎర్ర జెండా ఎగరవేయడం జరిగినది ఈ సందర్భంగా నాగిళ్ల మహేందర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను వివరించారు. కష్టజీవుల శ్రమతోనే సమాజం ముందుకు సాగుతోందని, శ్రమకు తగ్గట్టు ఫలితం లేకుండా పోతుందని వారికి సరైన గౌరవం, భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినారు కార్మిక సంఘానికి ఏఐటియుసి పూర్తిగా కార్మిక పక్షాన ముందుండి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి తాపీ మేస్త్రీలు పోలేపల్లి మట్టి పర్వస్ వర్కర్లు అమాలి వర్కర్స్ ఆటో డ్రైవర్లు కార్మిక సంఘం నాయకులు

, ఈ కార్యక్రమానికి చందంపేట మండల కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి వెంకటయ్య పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్మిక నాయకులు కార్యకర్తలు నోముల వెంకటేష్ సభావాత్ బాలు నాగిళ్ల వెంకటయ్య ఎస్ కె.మన్సూర్ కావటి శ్రీను పర్వతాలు రాఘవేందర్ వెంకటయ్య సురేష్ రాజు లాలయ్య చంద్రయ్య కవిత సుగుణమ్మ ముత్యాలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినానికై ఉద్యమిద్దాం

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

దేవరకొండ మే 1( వార్త వేదిక సూర్య):-
ఉమ్మడి పి.ఏ.పల్లి. మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) పీఏ పల్లి మండల కేంద్రంలో గనిపల్లి శాఖ మాదాపురం అజ్మాపురం సిపిఎం గ్రామాల శాఖల ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం నిర్వహించడం జరిగినది సందర్భంగా పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కల్పించాలని కార్మికులు పెట్టుబడిదారుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. ఆ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారనని

1886 మే 1న జరిగిన ఈ పోరాటాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాట దినంగా



గుర్తిస్తూ ఇంటర్నేషనల్ వర్కర్స్ డే గా పాటిస్తున్నారు. ఆ ఉద్యమంలో ఎనిమిది మంది కార్మిక నాయకులు తమ ప్రాణాలను అర్పించగా, వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం అమలవుతోంది గుడిపల్లి మండల లోని

గనిపల్లి పీఏ పల్లి మండలంలోని అజ్మాపూర్ మాదాపురం గ్రామాలలో జెండా ఆవిష్కరణ అనంతరం కంబాలపల్ల ఆనంద్ మాట్లాడుతూ పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారం, పని గంటల పెంపు, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు



భారతదేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని, 12 గంటల పని దినాలను తీసుకురావడం దుర్మార్గమైన విధానమని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం ద్వారా కార్మికులపై మరింత శ్రమదోపిడీ పెరుగుతుందని తెలిపారు

పనిగంటల పెంపు, సమ్మె హక్కు హరించడం, తక్కువ వేతనాలతో పని చేయించడం వంటి చర్యల ద్వారా కార్మికులపై ఒత్తిడి పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో కార్మికులు, కర్షకులు, సామాజిక ప్రజా సంఘాలు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య ,పెరిక విజయ్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ శాఖ కార్యదర్శులు కంబాలపల్లి చిరంజీవి ధర్మాపురం దానయ్య సేవ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మేడే ఉత్సవాలు

## కార్మికులంతా ఐక్యంగా ఉండాలి

## కార్మికుల కష్టం వెలకట్టలేనిది

## సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ మే 1 ( వార్త వేదిక సూర్య):-



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే ను కొండమల్లేపల్లి పట్టణంలో ఐ ఎన్ టి యు సి తో పాటు పలు కార్మిక సంఘాలు జండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండాలన్నారు. హక్కుల సాధన కోసం ఐక్యతే బలమని ఐక్యంగా పోరాడితే హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల కష్టం వర్ణనాతీతం అని ఏ నిర్మాణం రూపుదిద్దుకోవాలన్నా కార్మికుల శ్రమతోనే కూడుకుందన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరు వేమన్ రెడ్డి, పెద్ది శెట్టి సుధాకర్, మౌలానా, ఎలిమినేటి సాయి, ఆడెపు శోభన్, తిరుమల తిరుపతి, శివ, కార్మిక సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



## కొండ మల్లేపల్లిలో ముమ్మురంగా కొనసాగుతున్న ప్రధాన మురుగు నీటి కాల్వ పనులు

### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ మే ఒకటి ( వార్తా వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి కొండమల్లేపల్లి లో గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి ప్రధాన మురుగునీటి కాలువ సమస్య పరిష్కారమే ధ్యేయంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రధాన మురికినీటి కాలువల పనులను స్థానిక సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి పనులను ప్రారంభించి పర్యవేక్షించడం జరిగింది వర్షాకాలంలో వర్షం నీరు మరియు మురుగునీరు నిలిచిపోకుండా అధిక నాణ్యత కలిగిన సిమెంట్ పైపులతో నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధాన మురుగునీటి కాలువ పనులు మెరుగు పడటం వల్ల గ్రామంలో ప్రజలకు దోమల బెడద తగ్గి గ్రామ ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని గ్రామ సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి మరియు పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్,కేతావత్ బిల్యా నాయక్

దేవరకొండ మే1 ( వార్త వేదిక సూర్య ):-



చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన పగడాల జంగయ్య గారి కూతురు శిరిష -- శ్రీకాంత్ ల వివాహం వి ఎస్ ఆర్ పంక్షన్ హాల్ లో జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లాలయ్య,అండేకార్ అశోక్,నాదిరి రమేష్,అండేకార్ వెంకటేష్, కొప్పుల అమర్నాథ్ గౌడ్, చాంద్ పాష బాహి, గోవర్ధన్ రెడ్డి, బాలు నాయక్, జైపాల్ నాయక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## వెనుకబడిన తరగతుల సంక్షేమానికి నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు కి హృదయపూర్వక అభినందనలు

### తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మీసాల సైదులు

నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి నియమితులైన సీని యర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు కి తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మీసాల సైదులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన నిజాయితీ గల నాయకుడిని ఎంపిక చేసిన ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండ మండలంలో వివిధ గ్రామాల్లో మేడే కార్యక్రమాలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది

దేవరకొండ మే 1 ( వార్త వేదిక సూర్య ):

దేవరకొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మేడే కార్యక్రమాలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది దేవరకొండలో ఘనంగా 140వ మేడే ఉత్సవాలను నిర్వహించడం జరిగింది మేడే సందర్భంగా పడమటి పల్లి, కొండభీమనపల్లి, ఎల్లారెడ్డిభావి, జిల్లపల్లి,పాత్లవత్ తండా,గొట్టిముక్కల,తూర్పుపల్లి,దేవరకొండ పట్టణంలోని ఆర్టీసి డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్, మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై అమాలి సంఘం,భవన నిర్మాణ,తాపీ మేస్త్రీల అడ్డా, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్,వివిధ హమాలీ సంఘాల అడ్డాల వద్ద సిపిఐ, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి అనంతరం పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం మాట్లాడటం జరిగింది

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు,మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పార్టీ ప్రజాసంఘాల బాధ్యులు పల్లా రంగారెడ్డి జూలూరు వెంకట్రాములు ,గంగిడి రాంరెడ్డి నీలా వెంకటయ్య ఎండి మైనుద్దీన్,కిన్నెర యాదయ్య జక్కా మాధవరెడ్డి నాయకులు జూలూరి జ్యోతిబస్,కాటం గోవర్ధన్,పగిళ్ల బుచ్చయ్య,అలామోని మల్లయ్య కిన్నెర భారీములు,శ్రీపతి భూపాల్ రెడ్డి,లింగంపల్లి వెంకటయ్య, ఎండి వాహబ్,డివి









నారాయణ,ఇరుగదిండ్ల శ్రీనివాస్,రాజమల్లయ్య,మన్సూర్, గెలమోని రమేష్,ఉడుత సాలెశ్వర్, వెంకట్ రెడ్డి,కావాలి బలరాం,కడారి నర్సింహా, ఉడుత జంగయ్య, మావిళ్ల వెంకటయ్య,పల్లె ప్రభాకర్,ఇప్పలపల్లి రాజు,ముడి రాజు,కె అనిల్, బచ్చుగాళ్ల కృష్ణయ్య, లక్ష్మయ్య,కృషవేణి, సత్తమ్మ, రమణమ్మ, అలివేలు, ఇందిరమ్మ,రమేశ్వరమ్మా ఎం సైదులు,తదితరులు ఉన్నారు

# ప్రేమ వివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించిన జంటకు సర్పంచ్,ఉప,సర్పంచ్ ఆర్థిక సాయం




దేవరకొండ మే 1 ( వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలంలోని ఓ యువ జంట ప్రేమించుకొని పెళ్లి చేసుకుని పెద్దలు అంగీకరించకపోతే పోలీసులను ఆశ్రయించిన జంటకు మేము అండగా ఉంటామని ముందుకొచ్చి ఆర్థిక సాయం చేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్

చందంపేట పోలీస్ స్టేషన్‌లో రూ.10,000 అందజేత, నూతన జీవితానికి అండ

ప్రేమించి పెళ్లి చేసుకుని కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందులు ఎదు-రవుతుండడంతో రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించిన యువ జంట సునీల్ కుమార్ నందిని లకు సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య మరియు ఉప సర్పంచ్ రాజు అండగా నిలిచారు. గురువారం చందంపేట పోలీస్ స్టేషన్‌లో నూతన దంపతులకు రూ.10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

వివరాల్లోకి వెళితే,చందంపేట మండలానికి చెందిన ఓ యువ జంట కొంతకాలంగా ప్రేమించుకుని ఇటీవల పెద్దల అంగీకారం లేకుండానే వివాహం చేసుకున్నారు. అయితే ఇరు కుటుంబాల నుంచి వ్యతిరేకత రావడంతో తమకు రక్షణ కల్పించాలని కోరుతూ చందంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్,ఉప సర్పంచ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని జంటతో మాట్లాడారు. పోలీసుల సమక్షంలో ఇరువురికి కౌన్సెలింగ్ ఇచ్చి, నూతన జీవితం ప్రారంభించేందుకు తక్షణ సాయంగా రూ.10,000 నగదును అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య మాట్లాడుతూ, "ప్రేమ వివాహం చేసుకున్న యువతీ యువకులకు గ్రామ పంచాయతీ అండగా ఉంటుంది. ఎవరికీ భయపడకుండా ధైర్యంగా జీవించండి. అని అన్నారు

ఉప సర్పంచ్ రాజు మాట్లాడుతూ మీకు ఏదైనా అవసరమైతే మరింత సహకారం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు.

అనంతరం చందంపేట ఎస్సై జంటకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ కొండమల్లెపల్లి మండల కన్వీనర్ మేధరి ప్రసాద్. స్థానిక పెద్దలు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు మానవతా దృకృథాన్ని పలువురు అభినందించారు

# కార్మిక చట్టాలను కాపాడుకుందాం

### బి దత్తు నాయక్ నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

మహేశ్వరం మే 1 వార్త వేదిక సూర్య

అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు నేడు మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం, తుక్కుగూడ, మంకల్ పరిశ్రక ప్రాంతం, ఫ్యాబ్సిటీ, హార్డ్వేర్ ఫర్ ప్రాంతాలలో ఏఐటియుసి అనుబంధ యూనియన్ల ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలి అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు.

ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు, పి దేవేంద్ర గౌడ్ లు అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ

నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి పని గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు

ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్ ల ను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు.

కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.



మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా వైట్ క్లిప్ యూనియన్, ఆర్ఎంసి యూనియన్, ట్రిప్రేవాలా, జెన్ టెక్నాలజీ, మిస్సెస్ఇండియా , కాంట్రాక్ట్ కార్మికుల సంఘం, ఆటో డ్రైవర్స్, డీసీఎం, ట్రాలీ యూనియన్స్, దేవేందర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మొత్తం 18 జండాలను ఏఐటిసి ఆధ్వర్యంలో ఎగిరేయడం జరిగింది. అదేవిధంగా సిపిఐ ఆధ్వర్యంలో మహేశ్వరం కేంద్రంలో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పి దేవేంద్ర గౌడ్,కొమ్మ గళ్ళ రాజు, శ్రీశైలం, బ్రహ్మచారి, కోటేష్ యాదయ్య చంద్రశేఖర్ శ్రీరాములు అనిల్ సాయి, భాస్కర్, రవి, జ్యోతి, సావిత్రి,కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భేటీ జన్మదినోత్సవం. .

మోత్కూరు, మే 01 ( వార్తా వేదిక సూర్య) : .

బేటి బచావో భేటీ పడావో (బి బి బి పి) కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని . శుక్రవారం స్థానిక అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇటీవల జన్మించిన ఆడ శిశువుల 10.తల్లులకు జిల్లా మహిళా, సాధికారత కేంద్రం నుంచి అందిస్తున్న కిట్ లను ఇంచార్జీ సిడిపిఓ ఎస్.కె యాక్ పాషా బేగం స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల సమాజంలో సానుకూలత తూర్పుగోదావరి పెంపదించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం నుండి కే హర్ష, పి నిఖిత, సూపర్వైజర్ సిహెచ్ జ్యోతి, అంగన్వాడి ఉపాధ్యాయులు ఎం.సునీత తదితరులు పాల్గొన్నారు.





## తొండలవాయి గ్రామంలో ఘనంగా మే డే వేడుకలు

నల్లగొండ బ్యూరో, మే 1 (వార్తా వేదిక సూర్య )

నార్కట్ పల్లి మండలం తొండలవాయి గ్రామంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వంచారు. ఈ సందర్భంగా జండా ఎగరేసి చికాగో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చింత సైదులు పాల్. స్వామి, కృష్ణ, వెంకన్న, కృష్ణయ్య, వెంకన్న, ఇస్తారి. బిక్షం చిన్నపాక రామలింగయ్య. ఎర్ర గోపాల్. కిష్టాపర్. రవి ఏర్పుల గోపాలు రవి చంద్రయ్య. రాఖీ అంబి తదితరులు పాల్గొన్నారు.

## నేనావత్ సేవ్యమృతి బాధాకరం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ మే 1 ( వార్తా వేదిక సూర్య):-



చందంపేట మండలం లోని కట్రావత్ తండా గ్రామం కు చెందిన సినియర్ నాయకుడు నేనావత్ సేవ్యా నాయక్ మృతి చాలా బాధాకరం అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు . అనంతరం సేవ్యా నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట స్థానిక సర్పంచ్ కట్రావత్ హరిలాల్ నాయక్ , జైపాల్, మూడవత్ హరిలాల్,కట్రావత్ శ్రీను , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఇంచార్జి సిడిపిఓయాక్ పాషా బేగం బాధ్యతలు స్వీకరణ. .

మోత్కూరు, మే 01 ( వార్తా వేదిక సూర్య ):



సిడిపిఓ నూతన ఇంచార్జి బాధ్యతలుగా యాక్ పాషా బేగం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడిలో ఏలాంటి సమస్యలున్న తమ దృష్టికి నేరుగా తీసుకురావచ్చునని పేర్కొన్నారు.

## కార్మికుల దినోత్సవం రోజే...... ఓ కార్మికుడు బిల్డింగ్ పైనుంచి క్రిందికి జారిపడి.....

మోత్కూరు, మే 01( వార్త వేదిక సూర్య):

ప్రపంచ కార్మిక దినోత్సవం రోజునే మోత్కూరు.మండలంలోని మూషిపట్ల గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. భవన నిర్మాణ పనుల్లో పాల్గొన్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు.బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన దాసరి నరేష్ (28,) అదే కాలనీకి చెందిన జిట్ట నరేష్ సెంట్రింగ్ మేస్త్రి వద్ద పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం మేడే సందర్భంగా పనులకు విరామం ఉన్నప్పటికీ, బిల్లింగ్ మేస్త్రి కుమార్ సెంట్రింగ్ పని పెండింగ్‌లో ఉందని ఇంటికి వెళ్లి పిలవడంతో పనికి హాజరైనట్లు సమాచారం.మండలంలోని ముషిపట్ల గ్రామంలో రెండంతస్తుల భవనానికి సంబంధించిన సెంట్రింగ్ పనులు నిర్వహిస్తుండగా, ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో నరేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అతన్ని మోత్కూరు లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించి అతన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో కార్మిక దినోత్సవం రోజునే జరగడంతో స్థానికంగా ప్రజలను కలచివేసింది.

# సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**రామన్నపేట, మే 1 (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సొమ్ములు మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని, శ్రమకు తగ్గ వేతనాలు అందించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఆశా అంగన్వాడి హమాలి ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ తదితర యూనియన్ నాయకులు గ్రామ గ్రామాన సిఐటియు జెండాల ఆవిష్కరించి మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, నాయకులు అప్పం సురేందర్,గాదెకృష్ణ,వంగాల మారయ్య, పల్లె సత్యం,జంపాల రమేష్,రాసాల రమేష్,గోల్లూరి నాగరాజు, బుడ్డ ప్రసాద్,గొరిగే మల్లేష్ తదితరులు.

# కేంద్ర,రాష్ట్ర.ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి**




**మోత్కూరు, మే 01 ( వార్త వేదిక సూర్య ):** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులంతా ఏకమై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మే"డే పురస్కరించుకొని శుక్రవారం మోత్కూరు పట్టణంలోని కె.ఆర్.భవనం వద్ద సిపిఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం, ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు జంగ నర్సయ్య, సివిల్ సప్లై యూనియన్ అధ్యక్షులు పురుగుల రవి, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, స్థానిక నాయకులు తాడూరి లక్ష్మీ నర్సయ్య, గొలుసుల యాదగిరి, తొంట తిరుపతయ్య, పెండెం వెంకటేశ్వర్లు, ఎండి పాషా, నిలిగొండ అశోక్, ఎడ్ల ఆనందం, జంగ లింగం, బొడ్డుపల్లి వెంకన్న, ఎడ్లరాము, బుర్ర నర్సింహ్మా, పంగ యాదగిరి, గంధ మల్ల ఇస్తారమ్మ, పుష్పమ్మ, పురుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో......... మే డే పురస్కరించుకొని పట్టణంలోని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండాను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకై 1886 లో అమెరికాలోని చికాకో నగరంలో పోరు బాట పట్టిన కార్మికులపై అప్పటి ప్రభుత్వం కాల్పులు జరపడంతో అనేకమంది కార్మికులు మరణించారని అన్నారు. కార్మికుల రక్తం చిందించిన నాటి నుండి ఎర్రజెండాగా మార్చుకొని ప్రపంచవ్యాప్తంగా మేడే ఉత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఏటి కేంద్ర ప్రభుత్వం 26 లేబర్ కోడ్ లను తీసుక వచ్చి కార్మిక వ్యతిరేక విధానం అవలంబిస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్ రద్దు చేసే కార్మికులంతా ఐక్యంగా పోరాటం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, స్థానిక నాయకులు కందుకూరి నర్సింహ్మా, మెతుకు అంజయ్య, గుండు లక్ష్మి, సిఐటియు మండల నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, లోడే యాదమ్మ, అంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. రాగి బావిలో......... ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాగి బావి గ్రామంలో సిపిఎం జెండాను ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రతి చేసి వాటి స్థానంలో కార్పొరేట్లకు మేలు చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి , గ్రామ ఉప సర్పంచ్ పానుగుల్ల లక్ష్మి, మెందు శేఖర్ రెడ్డి, నారబోయిన వెంకటమ్మ, రాంపాక రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిషోర్



**మోత్కూరు, (అడ్డగూడూరు ): మే 01 ( వార్త వేదిక సూర్య ):** అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామంలో శ్రీ సీత సమేత శ్రీరామచంద్రస్వామి ఆలయ శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, గ్రామ సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి పాడి గేదే మృతి


**- విద్యుత్ అధికారులు నిర్లక్ష్యానికి, ₹1.50 లక్ష రూపాయలు నష్టపోయిన రైతు**



**మహేశ్వరం మే 1 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ మైలార్ బై తండాకు చెందిన రైతు మునావత్ పాండు వ్యవసాయం పొలంలో ఉదయము 5 గంటల 30 నిమిషాలకు ట్రాన్స్ఫర్ కు తగిలి పాడి గేదే ₹1. 50 లక్షలరూపాయల గేదే కరెంట్ షా తగిలి చనిపోవడం జరిగింది, ఈ గేదే చనిపోవడానికి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమని సమయపాలన లేకుండా, కరెంటు విడవడం ఇబ్బందికరంగా ఉంది అని అన్నారు, రైతులకు సమయానికి విద్యుత్తు సప్లై చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు, ట్రాన్స్ఫార్లకు చుట్టూ కంచ లేదా, వేసిన ట్రాన్స్ఫారం దిమ్మెను కొద్దిగా హైట్ పెంచాలని రైతులు గ్రామస్తులు అధికారులకు తెలియజేశారు, ఈరోజు గేదె చనిపోవడానికి కారణము విద్యుత్తు అధికారులే అని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయంపై గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తీవ్రంగా ఖండిస్తున్నాడు, ఈ సంఘటన స్థలానికి అధికారులు అలాగే, మహేశ్వరం ఎస్సై ధనుంజయ్, పశువులవైద్యాధికారులు విఆర్ఓ శ్రీనివాస్, పంచినామా చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్, వార్డ్ మెంబర్ పద్మాదేవ మోహన్, ఎస్సై ధనుంజయ, వీఆర్వో శ్రీనివాస్, గ్రామ సెక్యూరిటీ నవీన్ యాదవ్, పశువుల డాక్టరు లలిత, గ్రామ పెద్దలు తదితులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ అయిలయ్య





**యాదగిరిగుట్ట మే 1 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక శక్తివంతమైన సాధనమని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందడంతో పాటు, పేద ప్రజలకు ఆర్థిక భద్రత లభిస్తోందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేసే వారధులుగా పనిచేస్తూ, పారదర్శకంగా మరియు నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి లక్ష్యాల సాధనలో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రమ శక్తి పురస్కారం అందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు ఆకుల రవి యాదవ్



**యాదగిరిగుట్ట మే1 ( వార్త వేదిక సూర్య ) :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకొని హైదరాబాద్ గాంధీభవన్లో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, యాదగిగుట్ట తాఫి కార్మిక యూనియన్ అధ్యక్షుడు ఆకుల రవి యాదవ్ కు శ్రమశక్తి పురస్కారం, ప్రశంసా పత్రాన్ని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చైర్మన్ ప్రకాష్ గౌడ్, హన్మంతరావు చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆకుల రవియాదవ్ మాట్లాడుతూ రెండు సార్లు శ్రమశక్తి పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు, అవార్డు రావడానికి కృషి చేసిన రాష్ట, జిల్లా నాయకులకు లక్ష్మీ నరసింహస్వామి తాఫి కార్మిక యూనియన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, యూనియన్ గౌరవ అధ్యక్షులు శెట్టి గోపాల్, ఉపాధ్యక్షులు పల్లెపాటి మాధవులు, ప్రధాన కార్యదర్శి కొనపాలక విఠల్, సహ కార్యదర్శి పబ్బాల చంద్రయ్య, కోశాదికారి దూశెట్టి గోపాల్, కార్యవర్గ సభ్యులు జక్కుల చంద్రయ్య, మాటూరి సోమేష్, బండి అశోక్, శెట్టి వెంకటేష్, పేరబోయిన యాదగిరి, పిన్నం సీతయ్య, సుక్కల బిక్షపతి, గడ్డమీది వెంకటేష్, కొమ్మగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబరాన్నంటిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో కల్యాణ మహోత్సవం



**గుండాల , మే 1, (వార్తవేదిక సూర్య ) :** సుద్దాల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం జాతరను గ్రామ ప్రజలు, సీనియర్ నాయకులు, పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంకురార్పణ, అభిషేకాలు, గరుడ సేవ, నిత్య హోమాలు, ఎదుర్కోలు వంటి పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా స్వామి వారి కల్యాణం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. చక్రతీర్థం ఎదుర్కులు కల్యాణం కార్యక్రమం కూడా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా జరిగింది. ఈ వేణుగోపాల స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ దృశ్యాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయిమహిళలు కోలాటాలతో ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మొత్తానికి, ఈ బ్రహ్మోత్సవాలు సుద్దాల గ్రామంలో భక్తి, ఐక్యత, ఆనందానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులు ఆలయ కమిటీ చైర్మన్ దంతురి మల్లయ్య గౌడ్,గ్రామ సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్,ఉ ప సర్పంచ్ కాసం నాగేష్,ఉమ్మడి నల్గొండ మాజీ జెడ్పి చైర్మన్ గడ్డమీది మహోదయ్ గౌడ్,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ బత్తిని మహేష్ గౌడ్,గ్రామ ప్రజా ప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని భాజపా అర్ధనగ్న నిరసన



**మోత్కూరు మే 01 (వార్త వేదిక సూర్య ):** మండలంలోని అనాజీపురం గ్రామంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై ఐకెపి కేంద్రం వద్ద కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో భాజపా నాయకులు అర్ధనగ్న నిరసన చేపట్టారు ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను విక్రయించలేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాలు సుమారు 25 రోజుల ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు 86 ధాన్య కుప్పలలో కేవలం రెండు కుప్పలు మాత్రమే కొనుగోలు చేయడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల కారణంగా రైతులు దళారులకు తక్కువ ధరలకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మిల్లర్లు ఫస్ట్ క్లాస్ ఫైన్ వడ్లకు కూడా బస్తాకు ఒక కిలో వరకు కోత విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న వర్షాల నేపథ్యంలో రైతుల ధాన్యం తడిసి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో కొనుగోళ్లు నిర్వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళారులు,మిల్లర్లకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య , జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి ,మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్,మండల నాయకులు ఇట్టబోయిన అంజయ్య పాల్గొన్నారు.

# మోటకొండూరుకు 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'

**- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి**



**మోటకొండూరు ,మే 1(వార్త వేధిక సూర్య):** మోటకొండూరు మండల కేంద్రంలో అత్యాధునిక వసతులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి మోటకొండూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యగిరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఈ పాఠశాలను మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య నాయకత్వంలో మోటకొండూరు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూరు, మే 01 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు పట్టణ ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ గౌరవ సలహాదారులు బొడ్డుపల్లి లక్ష్మణ్ శు క్రవారం. ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా అన్నెపు వినోద్, బట్టు నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుండు రాజు గౌడ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వినోద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో ఉద్యమించండి

**భారతదేశ కార్మిక సంఘాల సమాఖ్య**
**శక్తి హమాలి యూనియన్**
**ఆధ్వర్యంలో 140వ మేడే ఉత్సవాలు**



**యాదగిరిగుట్ట మే1 (వార్త వేదిక సూర్య) :** చికాగో కార్మిక అమరవీరుల స్ఫూర్తితో దేశంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపు నిచ్చారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో భారత కార్మిక సంఘాల సమైక్య, శక్తి హమాలీ సంఘం ఆధ్వర్యంలో 140వ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ హమాలీ సంఘం అధ్యక్షులు గ్యార నరసింహులు అరుణపతాకం ఎగురవేసినారు.

చికాగో కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ పని గంటల తగ్గింపు కోసం, శ్రమకు తగ్గ వేతనం కోసం చికాగో కార్మికులు పోరాడి ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి రక్తంలో ముంచి ఎత్తినదే ఎర్రజెండా అని అన్నారు. ఎర్రజెండా నేతృత్వంలో ప్రపంచంలో, దేశంలో అనేక కార్మిక, రైతు కూలీ పోరాటాలు జరిగాయని అన్నారు. దిక్కు మొక్కు లేని జనానికి ఎర్రజెండా బాసటగా నిలిచిందని అన్నారు. ఎర్రజెండా ఆవిర్భవించిన రోజులు మేడే అన్నారు. లక్షల ఎకరాల భూములను నిరుపేదలకు పంచిందని కొనియాడారు. మేడే అంటేనే "ఎర్రజెండా" అని కొనియాడారు. నేడు కార్మికులను, రైతు కూలీలను వంచిస్తున్న పాలక పార్టీలకు మేడే స్ఫూర్తితో గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ (యం యల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బర్మా బాబు, హమాలీ సంఘం సీనియర్ నాయకులు సుంచ రాములు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బీబీనగరం బాబు, సుంచు ఆంజనేయులు, గ్రామ నాయకులు, నమిలే ఎల్లయ్య, పారెల్లి సురేష్, నమిలే యాదగిరి, పారెల్లి వెంకటయ్య, వంగపల్లి యాదగిరి, గ్యార మహేందర్, పట్నం నరేందర్, వెంకటేష్, నర్సింహులు, వెంకటయ్య, మంజుల ,ఎల్లమ్మ ,పుష్పమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 335
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం, మే 2, 2026

# ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం

- మున్సిపల్ వైస్ చైర్మెన్



**మోత్కూరు, మే 01 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మెన్ , ప్రముఖ వ్యాపారవేత్త పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉన్నత పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న గుప్తా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సమిష్టి కృషితో విజయం సాధించి మోత్కూరు పాఠశాల పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు .ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్ లో నగదు పురస్కారాలు అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆర్మెన్ దబ్బెటి శైలజ, ఉపాధ్యాయులు ఇండ్ల రాంప్రసాద్ అక్కేనపల్లి వెంకటాచారి తొర్ర ఉప్పలయ్య, జి.రవి జె.ప్రవీణ్ జె.రవికుమార్ ఎం అశోక్, ఎండి నిజాం వందేమాతరం ఫౌండేషన్ వాలీం టర్.ఆర్ ప్రణతి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీల తాకిడికి పగిలిన పైపులు.. వృధా అవుతున్న త్రాగునీరు.



**మోత్కూరు, మే 01 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో టిప్పర్ లారీల తాకిడికి వాటర్ పైప్ పగిలి నీరు వృధాగా పోతుంది. వివరాల్లోకి వెళితే.. మున్సిపాలిటీలో సుందరయ్య కాలనీ నుండి టీవీఎస్ షోరూం వరకు ఉన్న రోడ్డులో శుక్రవారం ఉదయం నుండి టిప్పర్ లారీలు మట్టిని నింపుకొని వెళ్తున్నాయి. అధిక బరువుతో వెళ్తూ ఉండడం వల్ల లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల సమీపంలో వాహనాల బరువుకి రోడ్డు లోపల వేసిన పైపులు డ్యామేజ్ అయ్యి నీరు వృధాగా పోతున్నాయి. నీరు రోడ్డుపైకి రావడంతో బురద మయంగా మారింది. ఈ నీరు బురద కావడంతో అటు నుంచి ప్రయాణించే ద్విచక్ర వాహనాలకు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పైపు పగిలి నీరులీకేజీ అవుతున్న టిప్పర్ లారీలు ఆ కాలనీ నుంచి తిరుగుతూ ఉండడంతో పైపుల డ్యామేజ్ మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ నడిచే ఈ టిప్పర్ వాహనాలు పక్కనే ఉన్న ప్రైవేట్ వెంచర్ లోకి మట్టిని తీసుక వెళ్తున్న క్రమంలో నీటి పైపులు పగిలినట్లు తెలుస్తుంది. వేసవి కాలం కావడంతో మున్సిపల్ అధికారులు వెంటనే పరిశీలించి, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

# పెండింగ్ ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

- సర్పంచ్ లక్ష్మమ్మ



**మహేశ్వరం మే 1 (వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, అధికారులతో గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నేర్పిస్తున్న వారి దగ్గరికి వెళ్లి విజిట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఇండ్లు తొందరగా కట్టుకోవాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, అదేవిధంగా పెండింగ్లో ఉన్న బిల్లు కూడా తొందరగా రిలీజ్ చేయాలని ఆఫీసర్లకు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ బిక్కు నాయక్, మండల్ హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్, విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్, బక్కని రవి, లబ్ధిదారులు ఆముదాలపల్లి లక్ష్మి, ఆశిపల్లి ప్రదీప్, బక్కని సునీత,గూడెం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

▸▸ 'వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా స్వామి వారి పాదాల ప్రతిష్టాపన' ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఐలయ్య





**యాదగిరిగుట్ట మే1 (వార్త వేదిక సూర్య) :** తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచనారసింహుని ఆలయంలో శుక్రవారం నాడు యాదగిరిగుట్ట కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణలో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా ప్రతిష్ఠింపజేసిన స్వామివారి పాదాలకు బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణలో ఆలయ సిబ్బంది, అధికారులు, స్థానికులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు, ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేసారు.

## మే డే సందర్భంగా రుద్ర స్కిన్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం





**భువనగిరి , మే 01 (వార్త వేధిక సూర్య ):** భువనగిరి పట్టణ కేంద్రంలో శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిభిర చర్మ వైద్య నిపుణులు డా. శ్రీనాథ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని . స్కిన్ మరియు జుట్టు సమస్యలతో బాధపడుతున్న వారు శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవాలని కోరారు. ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలు చేసుకోవాలని కోరారు. అనంతరం వారి చేతుల మీదుగా ఉచిత మందులు పంపిణీ చేశారు. ముందుగా అందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , హాస్పిటల్ యాజమాన్యం రఘు, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ,ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు



**యాదగిరిగుట్ట మే 1 ( వార్త వేదిక సూర్య ) :** మండలం మరియు పట్టణంలో సిపిఐ,ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మున్సిపల్ పరిధిలో పార్టీ కార్యాలయం వద్ద, గుండ్లపల్లి గ్రామంలో హమాలి వర్కర్స్ యూనియన్, ట్రాలీ ఆటో డ్రైవర్స్ యూనియన్, చిన్న వ్యాపార సంఘాలు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, కొండపైన ఆటో యూనియన్, టంగా కార్మిక సంఘం,లైట్ మోటార్ వెహికల్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, బీసీ కాలనీ, గ్రామాలలో చిన్న కందుకూరు, మర్రిగూడెం, ధర్మారెడ్డి గూడెం, గౌరాయపల్లి, దాతంపల్లి, రాళ్ల జనగాం, మహబూబ్ పేట, పాతగుట్ట, మల్లాపురం, సైదాపురం గ్రామాలలో అరుణ పతాకాలను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ మోయలేని పని భారం 18 గంటల పని విధానం తగ్గించాలని అమెరికా దేశం చికాగో నగరంలో నిర్వహించిన పోరాటంలో అశువులు బాసిన కార్మికుల రక్త తర్పణ నుండి ఎరుపెక్కిన ఎర్రజెండా అని అమరులను స్మరించుకుంటూ మే 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా మేడేను ఘనంగా నిర్వహిస్తున్నటువంటి చరిత్ర, కార్మికుల దని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశంలో కూడా కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి సాధించుకున్నటువంటి హక్కులను, నేడు అధికారంలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం, కార్మికుల హక్కుల ను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు నష్టం జరిగేటటువంటి విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్నదని తక్షణ మే అ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లూరు రాజయ్య, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లపెల్లి మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారు, గోపగాని రాజు, గుండు వెంకటేష్, మునికుట్ల నరసమ్మ, మద్దూరు భాగ్యమ్మ, మాటూరి మల్లయ్య, కోకల రవీందర్, నమిల సంజీవ, కాటం శ్రీకాంత్, చందు నాయక్ పాల్గొన్నారు.

# పంచ పల్లములతో పూజలు అందుకున్న పెద్దమ్మ తల్లి

- పెద్దమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు





**మోత్కూరు, మే 01 (వార్తా వేదిక సూర్య) :** వైశాఖ పౌర్ణమి పవిత్ర దినాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో పంచ పల్లములతో శుక్రవారం భక్తులచే పూజలు అందుకున్నారు. ఆలయ అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రంతో కూడిన శుక్రవారం కావడంతో పంచ పల్లములతో రాగి, మేడి, మారేడు, జువ్వి, మామిడి ఆకులతో పెద్దమ్మతల్లిని ప్రత్యేకంగా అందంగా అలంకరించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో కుంకుమార్చన పూజలు మహిళలతో నిర్వహించారు.. ఈ సందర్భంగా భక్తులకు మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పెద్దమ్మతల్లి భక్తులు గాదెబోయిన నాగరాజు, హేమలత దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎడ్ల పద్మ, అబ్బయ్య, బుంగపట్ల సత్యనారాయణ,గాదెబోయిన లక్ష్మీ తేజ,గాదేబోయిన సాయి నక్షత్ర, సోమలక్ష్మి,పట్టూరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో మే డే వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట మే1 ( వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నిర్వహించిన మే డే వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు, బీర్ల అయిలయ్య కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆర్టీసీ కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, కార్మికులే సమాజ నిర్మాణానికి పునాది అని తెలిపారు. వారి కష్టపడే తత్వం వల్లనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మొన్నటి ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కి ఘనంగా నివాళులు అర్పించారు, ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడుతూ, వారి సేవలు ఎప్పటికీ గుర్తుండేలా ఉంటాయని అన్నారు. దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకంగా ఉంటుందని వ్యవసాయం, పరిశ్రమలు నిర్మాణ రంగంలో వారి సేవలు గొప్పవాని కార్మికుడే దేశానికి వెన్నుముక అనే భావనతో ఈరోజు కార్మికుల దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and [redacted]ned by POLOJU SRINIVASA CHARY, and Printed at [redacted]RYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Na[redacted]r, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com